నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# రంగారెడ్డి

శుక్రవారం 17 నవంబర్ 2023 | FRIDAY, NOVEMBER 17, 2023 | RANGAREDDY | పేజీలు PAGES : 12

# బీఆర్ఎస్‌లోకి దండెం రాంరెడ్డి

### మంత్రి కేటీఆర్ సమక్షంలో చేరిక

### ఇబ్రహీంపట్నంలో హస్తం పార్టీకి గట్టి షాక్

ఇబ్రహీంపట్నం, నవంబర్ 16 : ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కాంగ్రెస్‌కు గట్టి షాక్ తగిలింది. ఆ పార్టీ సీనియర్ నాయకుడు దండెం రాంరెడ్డి గురువారం రాష్ట్ర ఐటీశాఖ మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఆ నియోజకవర్గంలో రాంరెడ్డి తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపునకు తాను శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ అధిష్ఠానం మల్‌రెడ్డి రంగారెడ్డికి అమ్ముడుపోయి సర్వేల పేరుతో తనకు అన్యాయం చేసిందన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి ఓటమి తప్పదన్నారు.



మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకుడు దండెం రాంరెడ్డి

లోపలి పేజీల్లో..



# ఇచ్చిన మాట ప్రకారమే 111జీవోను ఎత్తివేశాం

**సీఎం కేసీఆర్ నాయకత్వంలో అనేక అభివృద్ధి పనులు చేసుకున్నాం**

**రైతులకు 24 గంటల కరెంట్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ**

**చందనవెల్లి, సీతారాంపూర్‌లలో బ్రహ్మాండంగా ఫ్యాక్టరీలు**

**కేసీఆర్‌కు అత్యంత సన్నిహితుడు, చీమకు కూడా హాని చేయని మనస్తత్వం గల వ్యక్తి కాలె యాదన్న**

**మరోసారి బీఆర్ఎస్‌ను గెలిపించి అభివృద్ధిని ప్రోత్సహించండి**

**మొయినాబాద్ రోడ్‌షోలో ఐటీశాఖ మంత్రి కేటీఆర్**

**పాల్గొన్న మంత్రి మహేందర్‌రెడ్డి, ఎంపీ రంజిత్‌రెడ్డి, అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జి కార్తిక్‌రెడ్డి**

**చేవెళ్ల ప్రాంత ప్రజలకు** గత ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారమే 111జీవో ఎత్తివేశామని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటీశాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. గురువారం అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా చేవెళ్ల నియోజకవర్గంలోని మొయినాబాద్‌లో నిర్వహించిన రోడ్‌షోలో మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి, ఎంపీ గడ్డం రంజిత్‌రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కాలె యాదయ్య, అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తిక్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ ప్రసంగిస్తూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో అనేక అభివృద్ధి పనులు చేసుకున్నామన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రైతులకు 24 గంటల కరెంట్ అందిస్తున్న ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనన్నారు. 111జీవో ఎత్తివేతపై కొంతమంది న్యాయపరమైన చిక్కులతో ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తుంటే వాటిని అధిగమిస్తూ వస్తున్నామన్నారు. ఏదేమైనా చేవెళ్ల ప్రాంతానికి మేలు చేసే విధంగాచర్యలు చేపడుతామన్నారు. షాబాద్ మండలంలోని చందనవెల్లి, సీతారాంపూర్‌లలో బ్రహ్మాండమైన ఫ్యాక్టరీలు ఏర్పాటు చేసుకుంటున్నామన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి కాలె యాదన్న సీఎం కేసీఆర్‌కు అత్యంత సన్నిహితుడని, చీమకు కూడా హాని చేయని గొప్ప మనస్తత్వం గల వ్యక్తి అన్నారు. గంగిగోవు లాంటి కాలె యాదన్నను మరోసారి గెలిపించుకొని అభివృద్ధిని ప్రోత్సహించాలన్నారు.

–షాబాద్/మొయినాబాద్, నవంబర్ 16

రోడ్‌షోలో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్, చిత్రంలో మంత్రి మహేందర్‌రెడ్డి, ఎంపీ రంజిత్‌రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి కాలె యాదయ్య, ఎన్నికల నియోజకవర్గ ఇన్‌చార్జి కార్తిక్‌రెడ్డి



మొయినాబాద్‌లో కేటీఆర్ రోడ్‌షోకు హాజరైన అశేష జనం